మాజీ సర్పంచ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి మరవలేనిది

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు అందించిన సహకారం, కృషి మరువలేనిదని ఎంపీపీ బస్వసావిత్రీమల్లేశం, జడ్పీటీసీ పల్లా భార్గవీసుందర్‌రామిరెడ్డి అన్నారు. ఇటీవల పదవీ కాలం ముగిసిన మండలంలోని 32 గ్రామాల సర్పంచ్‌లను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ ఐదేళ్లు రాజకీయాలకతీతంగా ప్రజాసేవ అందించిన సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర మరవలేనిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, వంగ అర్జున్, వెంకటేశ్వర్లు, సుడిగల హనుమంతు, జోగు సోమనర్సయ్య, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

పటేల్‌గూడెం చెరువు వద్ద కాల్వను తీయిస్తున్న తహసీల్దార్ వినయలత

పటేల్ గూడెం చెరువు కాల్వ పునరుద్ధరణ

తహసీల్దార్ చొరవతో పరిష్కారం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 10 : ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని చెరువు కాల్వ పునరుద్ధరణ పనులు తహసీల్దార్ వినయలత చొరవతో పరిష్కారమైంది. వివరాల్లోకి వెళ్తే.. కొన్నేళ్లుగా పటేల్‌గూడెంలోని చెరువు కాల్వను రైతులు పంట పొలాలుగా ఉపయోగించుకున్నారు. దీంతో గ్రామంలోని డ్రైనేజీ నీరు అందులోనే నిలిచి స్థానికులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై గ్రామ పెద్దలు శనివారం తహసీల్దార్ వినయలత దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. తహసీల్దార్ దగ్గరుండి కాల్వ పనులు చేపట్టడంతో స్థానికులు తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తీగల సిద్ధూగౌడ్, మాజీ సర్పంచ్ పెండ్లి దేవేంద్రామోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ బోయిని శిరీషా రాజు, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, యాదవరెడ్డి, రాజు, బుచ్చయ్య, వీరస్వామి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

క్లోరినేషన్ పనులు పరిశీలించిన తహసీల్దార్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 10 : మండలంలోని సాగరం, తిడుగు గ్రామాల్లోని వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ పనులను ఆయా గ్రామాల ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ఆంజనేయులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందితో వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు కనకరాజు, పద్మ పాల్గొన్నారు.

చంద్రు తండా వద్ద ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న మట్టి

శివునిపల్లి శివారు పాలకుర్తి రోడ్‌లో అక్రమంగా డంపు చేసిన మట్టి

యథేచ్ఛగా కెనాల్ మట్టి తరలింపు

- అనుమతి లేకున్నా ట్రాక్టర్లలో రవాణా
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 10 : ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే కొందరు అక్రమంగా కెనాల్ మట్టిని తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు, ఇప్పగూడెం, చంద్రుతండా సమీపంలోని కెనాల్ వద్ద కొందరు జేసీబీతో రాత్రి వేళ మట్టిని తవ్వుతున్నారు. దీనిని టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే మట్టిని తరలించేందుకు అవకాశం ఉంటుంది. కానీ కొందరు దీనిని పాటించకుండా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలొస్తున్నాయి. టిప్పర్లకు వే బిల్లులు ఇస్తూ రాత్రి వేళ కెనాల్ మట్టిని శివునిపల్లి శివారు పాలకుర్తి రోడ్‌లో, నమిలిగొండ, పెద్ద పెండ్యాల గ్రామాల్లో డంపు చేసి విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ మట్టికి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు. ప్రజల అవసరాలను బట్టి మరింత రేటు పెంచుతున్నారని తెలిసింది. రోజుకు 10 నుంచి 20 ట్రాక్టర్ల కెనాల్ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో రోజుకు వేలాది రూపాయలు అక్రమంగా కొందరు సంపాదిస్తున్నా అరికట్టేవారు లేక స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

నంబర్ లేని ట్రాక్టర్లతో మట్టి రవాణా

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లకు ఎలాంటి నంబర్లు లేకపోగా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దోపిడీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్ ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అక్రమంగా రాత్రి వేళ మట్టి తరలింపుతో గ్రామాల్లోని రోడ్లు పాడైపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మట్టి తరలింపులో కొందరు ప్రజాప్రతినిధుల హస్తం ఉందని తెలిసింది. దీనిపై సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులు పరిశీలించి అక్రమంగా కెనాల్ మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాల్లో, కెనాల్ వద్ద ఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అభయహస్తం దరఖాస్తుల సర్వే, ఆన్‌లైన్‌పై బిజీగా ఉన్నాం. తగినంత సిబ్బంది లేకపోవడంతో దీనిపైనే దృష్టి పెట్టాం. కెనాల్ కట్టల వద్ద నుంచి మట్టి తరలింపుపై పర్యవేక్షిస్తాం. అనుమతి లేకుండా తరలించే వారిపై కేసులు పెడుతాం.

- డీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్

మాట్లాడుతున్న రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్, ప్రొఫెసర్ రాధారాణి

మూఢ విశ్వాసాలను వీడాలి

రాష్ట్రస్థాయి చెకుముఖి సైన్స్ సంబురాల్లో ప్రొఫెసర్ రాధారాణి

జనగామ, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : శాస్త్ర విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందుతున్నా, కొందరు మూఢ విశ్వాసాలను కొనసాగిస్తుండడంతో అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నదని రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్, ప్రొఫెసర్ రాధారాణి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనగామలో జరుగుతున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో రెండో రోజు నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన 'మీట్ ద సైంటిస్ట్' నిర్వహించారు. రాధారాణి మాట్లాడుతూ అనేక పరిశోధనలతో వ్యాధుల నివారణకు మందుల ఉత్పత్తి జరిగి శాస్త్రీయంగా నిరూపితమవుతున్నా కొందరు ఇంకా నమ్మడం లేదన్నారు. పాత పద్ధతులను అనుసరిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన చెందారు. సైన్స్‌ను అనుసరించడం ద్వారా సమాజం ముందుకెళ్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ రుక్మిణి మాట్లాడుతూ ఖగోళ రహస్యాలపై విశేష పరిశోధనలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రఘునందన్, డైరెక్టర్, ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రొఫెసర్ ఆదినారాయణ, నిట్ ప్రొఫెసర్ కృష్ణానంద్, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు కోయా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్, ఆకుల శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్‌రావు, లక్ష్మణ్‌జీ, సుధీర్‌రెడ్డి, బాల్‌రాజ్, కృష్ణ, కనకయ్య, శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు ఘన సన్మానం

గడ్డం సమ్మయ్యను సత్కరిస్తున్న రమణాచారి

దేవరుప్పుల, ఫిబ్రవరి 10 : పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు కేవీ రమణాచారి ఘనంగా సత్కరించారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన గడ్డం సమ్మయ్య శనివారం హైదరాబాద్‌లో కేవీ రమణాచారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమ్మయ్యను పట్టువస్త్రాలతో సన్మానించారు. గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరమని రమణాచారి పేర్కొన్నారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చిందు కళాకారులు గడ్డం వెంకటయ్య, ఉదయ్, హిమగిరి, మురళీకృష్ణ, బ్రహ్మ పాల్గొన్నారు.

హరేరామ సప్తాహానికి వెళ్తున్న భక్తులు

ఘనంగా హరేరామనామ సప్తాహం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 : మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భక్తులు శనివారం మర్రికుక్‌లోని హరేరామ పాండురంగ ఆశ్రమంలో హరేరామ నామ సప్తాహం నిర్వహించారు. లోక కల్యాణం కోసం సంకల్పించిన యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు. తరలివెళ్లిన వారిలో కాపర్తి హరిప్రసాద్, గాలి తిరుపతి, మహేందర్‌రెడ్డి, ఐలయ్య, నర్సింహ ఉన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వార్డుల్లో పర్యటించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, రోడ్లను శుభ్రం చేయించారు. పైపులైన్ లీకేజీలను అరికట్టి, ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి క్లోరినేషన్ చేయించారు. ఈ నెల 14వ తేదీ పారిశుధ్య పనులు కొనసాగుతాయని ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. బచ్చన్నపేటలో ప్రత్యేకాధికారి, డీఏవో వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. తమ్మడపల్లి, పోచన్నపేటలో ఎంపీడీవో రఘురామకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య పనులు పర్యవేక్షించారు.

ప్రజాపాలన సమగ్ర సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాపాలన దరఖాస్తుల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : ప్రజాపాలన దరఖాస్తుల సమగ్ర సర్వే వివరాల నమోదును త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గణేశ్‌వాడలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి సమగ్ర సర్వే వివరాల నమోదును పరిశీలించారు. మహాలక్ష్మీ పథకంలో వంటగ్యాస్ సబ్సిడీ అర్జీదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. యాప్‌లో ఎలా నమోదు చేస్తున్నారనే వివరాలను తెలుసుకున్నారు. ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మొక్కల పెంపకం, సంరక్షణకు సంబంధించి చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో ఎం.రోజారాణి, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ ఠాణాను తనిఖీ చేసిన డీసీపీ

రికార్డులను పరిశీలిస్తున్న డీసీపీ సీతారామ్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జనగామ డీసీపీ సీతారామ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఠాణాలోని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం సీతారామ్ మాట్లాడుతూ చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే వదంతులను నమ్మొద్దని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసును త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి, సిబ్బంది బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై మహేందర్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : సీఐ

రఘునాథపల్లి, ఫిబ్రవరి 10: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమని, ఇందుకనుగుణంగా తాను నిరంతరం అందుబాటులో ఉంటానని సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రఘునాథపల్లి సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శనివారం ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మేకల రవీందర్, కార్యదర్శి బంద రవీందర్ పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. సీఐ మాట్లాడుతూ మండలంలోని ప్రజాసమస్యలను పోలీసుల దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొన్నె సతీశ్, మోదుగు శ్రీనివాస్, రాసమల్ల రాజు, కందుల అనిల్, చిట్యాల స్వామి, బీ రంజిత్, ఎండీ దస్తగిరి పాల్గొన్నారు.

ఎర్రబెల్లి హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి

- ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు
- పాఠశాలల్లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 10: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హయాంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్ నిధుల నుంచి మంజూరైన రూ.3 లక్షలతో నిర్మించిన రెండు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు హైమాస్ట్ లైట్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, గ్రామ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ప్రధానోపాధ్యాయులు అనుముల లక్ష్మి, బైరపాక నవీన, నారాయణ, రమాదేవి, సొన్నాయిల కృష్ణవేణి, సృజన, సునీత పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల పనులు ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 10 : మండలంలోని తానేదార్‌పల్లిలో జడ్పీ నిధులు రూ.1.10 లక్షలతో చేపట్టిన హైమాస్ట్ లైట్ల పనులను శనివారం మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ ప్రారంభించారు. బతుకమ్మ ఆడే ప్రదేశంలో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మంతెన సరితాఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు చుక్క రమేశ్, ఆకుల కృష్ణంరాజు, దుంపల సురేశ్‌రెడ్డి, మాచర్ల కుమారస్వామి, బాస్కుల జైహింద్, గడెం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

REAL ESTATE

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-323208

లీజుకు ఇవ్వబడును

★నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574.
NTW-154646

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, సృష్టిలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

CHANGE OF NAME

★I, PINGILI JAGAN NMOHAN REDDY, R/o. 2-7-56/B2, Suchi Residency, Excise Cly., Subedari, Hanamkonda, Warangal Urban, TS-506 001. Changed My Name as PINGILI JAGANMOHAN REDDY, S/o. Pingili Venkat Reddy.
NT-311608

★I, PINGILI PRAVEEN KUMAR REDDY, R/o. 2-7-56/B2, Suchi Residency, Excise Cly., Subedari, Hanamkonda, Warangal Urban, TS-506 001. Changed My Name as PINGILI PRAVEEN REDDY, S/o. Pingili Jaganmohan Reddy.
NT-311608

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అరబిందో హైస్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు గర్వించేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామలోని శ్రీఅరబిందో హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, పాఠశాల కరెస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే పల్లాకు విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం స్వాగతం పలుకగా జ్యోతి ప్రజ్వలన చేశారు. వివిధ పోటీల్లో విజేతలకు పల్లా బహుమతులు అందజేశారు. అనంతరం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అరబిందో పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఒకప్పుడు విద్యార్థులకు సమాచారం అందించాలంటే టీచర్ దగ్గర మాత్రమే ఉండేదన్నారు. ప్రస్తుతం సమాచారం అందరికీ అందుబాటులో ఉన్నందున నాలెడ్జ్‌గా మార్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి పెంచకుండా బాగా చదివేలా ప్రోత్సాహించాలని ఆయన సూచించారు.

సేవాలాల్ జయంతి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

15న సంత్ సేవాలాల్ జయంతి

నర్మెట, ఫిబ్రవరి 10 : తండాల్లో ఈ నెల 15న సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ధరావత్ రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో 'చలో సేవా గాడ్' వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ ఏపీలోని అనంతపురం జిల్లా గుత్తి మండలం సేవాగడ్‌లో జన్మించిన స్థలంలోనే సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు, శ్రీ జగదాంబ దేవత 8వ వార్షిక మహోత్సవం మూడు రోజులు జరుగుతాయని తెలిపారు. దేశంలో 15కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుమన్, అధికార ప్రతినిధి రమేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు రాజు, ప్రవీణ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన ముస్కు రాజు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 10 : స్టేషన్‌ఘన్‌పూర్ సీఐగా ముస్కు రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సట్ల రాజును హైదరాబాద్ మల్టీజోన్ – 1 ఐజీకి అటాచ్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రామగుండం సీఐగా విధుల్లో ఉన్న ముస్కు రాజును స్టేషన్‌ఘన్‌పూర్‌కు బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీరించారు. ఈ సందర్భంగా ముస్కు రాజు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరల్లో ఎలాంటి ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝాను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బాలయ్య(ఫైల్)

తరిగొప్పుల, ఫిబ్రవరి10 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపిన ప్రకారం.. మండలంలోని బొంతగట్టునాగారానికి చెందిన సుంకరి బాలయ్య(57) వ్యక్తిగత పనులపై శుక్రవారం రాత్రి బొత్తలపర్రె గ్రామానికి కాలినడకన వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో హుస్నాబాద్–జనగామ ప్రధాన రహదారిపై ఏడుపోషమ్మల గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని బాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శనివారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్ల